చీరకట్టు భారతీయ గౌరవానికి మరింత వన్నె



ఎగ్జిబిషన్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రాష్ట్రపతి నిలయం మేనేజర్ డాక్టర్ రజనీప్రియ, మినిస్ట్రీ ఆఫ్ కల్చర్ డైరెక్టర్ డాక్టర్ ఆస్త

బంజారాహిల్స్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): చీరకట్టు భారతీయ గౌరవానికి మరింత వన్నె తెస్తుందని రాష్ట్రపతి నిలయం మేనేజర్ డాక్టర్ రజనీప్రియ, మినిస్ట్రీ ఆఫ్ కల్చర్ డైరెక్టర్ డాక్టర్ ఆస్త అన్నారు. ఇండియన్ సిల్క్ గ్యాలరీ-2025 పేరిట శ్రీనగర్‌కాలనీలోని సత్యసాయినిగమాగమంలో డిసెంబర్ 3 నుంచి 10వ తేదీ వరకు నిర్వహించనున్న సిల్క్ ఎగ్జిబిషన్‌కు సంబంధించిన పోస్టర్‌ను శనివారం వారు రీజినల్ హెడ్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ కమిషనర్ మినిస్ట్రీ ఆఫ్ టెక్స్‌టైల్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా డాక్టర్ అరుణ్ కుమార్‌తో కలిసి ఆవిష్కరించారు. క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగను పురస్కరించుకొని చేనేతకారులు రూపొందించిన ప్రత్యేక సిల్క్ ఉత్పత్తులను ఈ ప్రదర్శనలో వినియోగదారులు అందుబాటులో ఉంచనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దేశంలోని వివిధ నగరాలకు చెందిన హస్తకళాకారుల చేతిలో అందంగా తయారైన చేనేత చీరలను భారతీయ సంస్కృతిని ప్రతిబింబించేలా సిల్క్ ఉత్పత్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నట్లు పేర్కొన్నారు. డాక్టర్ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ చేనేతకారుల ఉత్పత్తులకు మరింత ఆదరణ రావాలని, మహిళలు చేనేతవస్త్రాలను ధరించి భారతీయ వైభవాన్ని భావి తరాలకు అందించాలని కోరారు. ఇండియన్ సిల్క్ గ్యాలరీ పేరిట చేనేతకారుల ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు అందిస్తున్న ఇండియన్ సిల్క్ గ్యాలరీ నిర్వాహకులు వినయ్ కుమార్, శ్రీనివాసరావు కృషిని వారు అభినందించారు.

రైతులకు ఉపయోగపడే పరిష్కారాలు కనుగొనాలి

బంజారాహిల్స్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు రైతులకు ఉపయోగపడే పరిష్కారాలు కనుగొనాలని టీసీఎస్ సీఐవో(చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్) బాలప్రసాద్ సూచించారు. బంజారాహిల్స్‌లోని ముఫకంజా ఇంజనీరింగ్ కాలేజీలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ విభాగం విద్యార్థుల ఆధ్వర్యంలో శనివారం 24 గంటల డాటథాన్ డాటానిక్స్-2025 కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రతీ విషయాన్ని వినేందుకు ఆసక్తి చూపాలని, అప్పుడే వారి నైపుణ్యాలు మరింత మెరుగవుతాయని అన్నారు. ముఫకంజా కాలేజీ సలహాదారు డాక్టర్ ఎంఎస్ రావత్ మాట్లాడుతూ 24 గంటల పాటు జరిగే ఈ డాటానిక్స్‌లో అగ్రిటెక్, ఫిన్‌టెక్, ఎడ్‌టెక్, మెడ్‌టెక్‌లపై దృష్టి పెట్టి పరిశోధనాత్మక పరిష్కారాలు కనుగొంటారని తెలిపారు. కార్యక్రమంలో ముఫకంజా ఇంజనీరింగ్ కాలేజీ గౌరవ కార్యదర్శి జాఫర్ జావెద్, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసరావు, సలహాదారు డాక్టర్ మహిపాల్‌సింగ్ రావత్, రిజిస్ట్రార్ నర్సింహారావు, సిక్రోని వైస్ ప్రెసిడెంట్ ఆరీఫ్ నబీల్ మహ్మద్, ఫార్మసీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ అనుపమ కోనేరు, ప్రొఫెసర్ ఉమ ఎన్ దుల్హరే తదితరులు పాల్గొన్నారు.



24 గంటల డాటథాన్ డాటానిక్స్-2025 కార్యక్రమంలో టీసీఎస్ సీఐవో బాలప్రసాద్ తదితరులు



అమీర్‌పేట భారత్ పెట్రోల్ పంపు ముందు శిథిలమైన మ్యాన్‌హోల్, గుంతల రహదారి



కృష్ణానగర్ బీ బ్లాక్‌లో తవ్వుతున్న రోడ్డు

తవ్వారు.. వదిలేశారు

- ఇష్టానుసారంగా రోడ్ల తవ్వకం
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందుల్లో వాహనదారులు

యూసుఫ్‌గూడ, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఇంటికి తాగు నీటి కనెక్షన్, డ్రైనేజీ కనెక్షన్ కావాలంటే సంబంధిత శాఖల అధికారుల నుంచి నిర్మాణదారులు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి. ఆ తర్వాత ఇంటి ఎదుట ఉన్న రోడ్డు తవ్వాలి. పని పూర్తయిన వెంటనే తవ్విన రోడ్డును సిమెంట్‌తో నింపాలి. కానీ, పలు బస్తీలు, కాలనీల్లో ఇంటి యజమానులు ఇష్టం వచ్చినట్లు గల్లీ నుంచి ప్రధాన రహదారి వరకు రోడ్డును తవ్వి వదిలేస్తున్నారు. దీంతో రాకపోకలు సాగించే వారు ఇబ్బందులు పడుతున్నారు.

శిథిలమైన మ్యాన్‌హోల్..

అమీర్‌పేట భారత్ పెట్రోల్ పంపు ఎదుట మెట్రో పిల్లర్ నెంబర్ సి 1458, 1459ల మధ్య ప్రధాన రహదారిలో ఉన్న మ్యాన్‌హోల్ మూత శిథిలమై పక్కనే పెద్ద గుంత పడింది. మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు చేపట్టి, రోడ్డు మధ్యలో ఏర్పడిన గంతను పూడ్చాలని వాహనదారులు కోరుతున్నారు. కృష్ణానగర్ సెట్విన్ సమీపంలో రోడ్డు పూర్తిగా శిథిలమై గుంతలు ఏర్పడ్డాయి. దీనికితోడు ఇక్కడ కూడ రోడ్డును తవ్వి వదిలేశారు. కృష్ణానగర్ బీ బ్లాక్‌లో ఓ ఇంటి యజమాని అనుమతులు తీసుకోకుండా రోడ్డు తవ్వుతున్నారని ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి శిథిలమైన రహదారులకు మరమ్మతులు చేపట్టి, తక్షణమే రోడ్డు తవ్వుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని, గుంతలను పూడ్చాలని కోరుతున్నారు.



కృష్ణానగర్ సెట్విన్ సమీపంలో తవ్వి వదిలిన రోడ్డు



అన్నదానం చేస్తున్న బీఆర్ఎస్ నేత గజ్జెల ఆనంద్, తదితరులు

గణపతి చౌరస్తాలో అన్నదానం

ఖైరతాబాద్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు దీక్షా దివస్‌ను గణపతి చౌరస్తాలో నిర్వహించారు. బీఆర్ఎస్ ఖైరతాబాద్ అధ్యక్షుడు గజ్జెల ఆనంద్ నేతృత్వంలో గ్రంథాలయ వేదికపై కార్యక్రమం నిర్వహించి అన్నదానం చేశారు. కేసీఆర్ దీక్ష వల్లే నేడు తెలంగాణకు స్వాతంత్ర్యం వచ్చిందని, లేకుంటే ఇప్పటికీ బానిస బతుకులే ఉండేవని గజ్జెల ఆనంద్ అన్నారు. కార్యక్రమంలో పాండు యాదవ్, శ్రీనివాస్, వినయ్‌కుమార్, దీపక్‌రాజ్, అశోక్, శ్రీకాంత్, రాహుల్ పాల్గొన్నారు.

దీక్షా దివస్‌కు బీఆర్ఎస్ నేతలు



బంజారాహిల్స్ క్యాన్సర్ ఆస్పత్రి వద్ద పండ్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌కుమార్, మాగంటి సునీత, మాజీ కార్పొరేటర్ ఎలిగల మహేష్ యాదవ్ తదితరులు



కృష్ణకాంత్ పార్కు వద్ద కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి, తెలంగాణ భవన్‌కు ద్విచక్ర వాహనలపై ర్యాలీగా వెళ్తున్న వెంగళరావు నగర్ కార్పొరేటర్ దేదీప్యవిజయ్, నాయకులు



దీక్షా దివస్‌కు బల్కంపేట ఎల్లమ్మ ఆలయం నుంచి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు



బంజారాహిల్స్ నుంచి ర్యాలీగా వెళ్తున్న బీఆర్ఎస్ ఖైరతాబాద్ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి, కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి తదితరులు

అమీర్‌పేట/బంజారాహిల్స్/వెంగళరావునగర్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ భవన్‌లో నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శనివారం తరలివెళ్లారు. బల్కంపేట ఎల్లమ్మ ఆలయం నుంచి మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, పార్టీ డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావు ఆధ్వర్యంలో 200 మంది బైక్‌లపై వెళ్లారు. వెళ్లిన వారిలో కూతురు నర్సింహ, జోగిందర్ సింగ్, వనం శ్రీనివాస్, మోత్కుపల్లి రమేష్, రాణికౌర్, కట్టా బలరాం, సుమిత్ సింగ్, లక్ష్మీ, నాగలక్ష్మి, తదితరులు ఉన్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లో అన్ని వసతులు

పంజాగుట్ట, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): అంగన్వాడీ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పిస్తామని ఖైరతాబాద్ కార్పొరేటర్ పి.విజయారెడ్డి అన్నారు. శనివారం ఎర్రమంజిల్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన అంగన్వాడీ కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి,చంద్రారావు, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సూపర్‌వైజర్ లవకుమారి పాల్గొన్నారు.



ఎర్రమంజిల్ పాఠశాలలో అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ విజయారెడ్డి

ఘనంగా అయ్యప్ప పడిపూజ

ఎర్రగడ్డ, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): కళ్యాణ్ నగర్ వెంచర్ త్రీ లో అయ్యప్ప పడిపూజ శనివారం వైభవంగా జరిగింది. కత్తి స్వామి పోలినాయుడు ఆధ్వర్యంలో పూజ నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ కంజర్ల సదాశివ యాదవ్ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో అయ్యప్పస్వాములు, స్థానిక నాయకులు అంతయ్య గురుస్వామి, సుబ్రహ్మణ్యం రాజు మనీ గురుస్వామి, విజయ్ గురుస్వామి, రజనీకాంత్ స్వామి, గోపాల్ గురుస్వామి, వీరప్పన్ గురుస్వామి, భక్తులు పాల్గొన్నారు.



అయ్యప్ప పడిపూజలో మాజీ కార్పొరేటర్ సదాశివ యాదవ్ తదితరులు

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 77వ ఎన్‌సీసీ దినోత్సవం

పంజాగుట్ట, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేషనల్ క్యాడెట్ కార్ప్స్(ఎన్.సీ.సీ) 77వ ఆవిర్భావ దినోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ప్రపంచంలోనే అతిపెద్ద యూనిఫామ్ వ్యవస్థ అని, శిక్షణ పొందిన విద్యార్థులు సైన్యంలో చేరి దేశసేవకు అంకితం కావాలని రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజేందర్‌సింగ్ అన్నారు. ఎన్‌సీసీలో శిక్షణ విద్యార్థుల్లో దేశభక్తి, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తుందని అన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ బాలభాస్కర్, ఆర్మీ అధికారులు బ్రిజేష్ సింగ్, బిపిన్ సింగ్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజేందర్ కుమార్, కెప్టెన్ ఎన్.శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శంకర్‌గౌడ్

జనసేన బలోపేతానికి కృషి

ఎర్రగడ్డ, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి నేమూరి శంకర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు బి.మహేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఎర్రగడ్డలో జనసేన పార్టీ తెలంగాణ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా జనసేన ద్వారా పోరాడాలన్నారు. సమావేశంలో పార్టీ గ్రేటర్ అధ్యక్షుడు రాగారం రాజలింగం, ప్రచార కమిటీ కార్యదర్శి సాగర్, నాయకులు దామోదర్‌రెడ్డి, ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్, సంపత్‌నాయక్, రాజేష్ సాహూ, మహిళా నాయకురాలు కావ్య, శిరీష పాల్గొన్నారు.

మహిళతో సహజీవనం.. బెదిరింపులు.. కత్తితో దాడి

బంజారాహిల్స్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): మహిళతో సహజీవనం మొదలు పెట్టాడు. కొన్ని రోజులకు ఆమె ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ చేస్తానని బెదిరించాడు. చివరకు కత్తితో ఆమెను పొడిచిన యువకుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. బంజారాహిల్స్ రోడ్డు నెంబర్.13 ఎన్‌బీటీనగర్‌కు చెందిన లక్ష్మీకి 2015లో లక్ష్మణరావుతో వివాహమైంది. కుమారుడు, కుమార్తె పుట్టాక ఇద్దరి మధ్య విభేదాలు రావడంతో విడిపోయారు. కొంతకాలానికి ప్రగతినగర్‌లో హోటల్ నిర్వహించే తేజతో పరిచయమైంది. ఇద్దరూ కలిసి తిరుపతిలో వివాహం చేసుకున్నామని నమ్మించి అదే బస్తీలో ఓ గది తీసుకొని సహజీవనం మొదలుపెట్టారు. రెండు నెలలుగా తేజ ప్రవర్తనలో మార్పు వచ్చింది. ఆమె వ్యక్తిగత ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ చేస్తానంటూ బెదిరించాడు. ఇదే విషయమై ఈనెల 28న ఇద్దరి మధ్య తీవ్ర గొడవ జరిగింది. ఆగ్రహంతో తేజ అక్కడే ఉన్న కూరగాయల కత్తితో ఆమె ఛాతిలో పొడిచి పారిపోయాడు. రక్తస్రావంలో పడి ఉన్న ఆమెను స్థానికులు ఉస్మానియాకు తరలించారు. బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

లోక్ జనశక్తి పార్టీ(రాంవిలాస్) బలోపేతానికి కృషి

పంజాగుట్ట, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): లోక్ జనశక్తి పార్టీ(రాంవిలాస్) బలోపేతానికి కృషి చేస్తామని, అన్ని ఎన్నికల్లో పోటీ చేస్తామని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్మినేని వికాస్ అన్నారు. శనివారం ఖైరతాబాద్ ఆనంద్‌నగర్ కాలనీలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘట్‌కేసర్ మండలం పోచారం మున్సిపాలిటీ కొర్రేముల గ్రామానికి చెందిన చిప్పల నర్సింగ్‌రావును పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించారు. తనపై ఎంతో నమ్మకంతో లోక్ జనశక్తి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించిన పార్టీ జాతీయ అధ్యక్షులు చిరాగ్ పాశ్వాన్, రాష్ట్ర అధ్యక్షుడు కొమ్మినేని వికాస్, జాతీయ కార్యదర్శి మునీర్, రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తానని నర్సింగ్ రావు పేర్కొన్నారు.

నేడు ఉచిత యోగా తరగతులు ప్రారంభం

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): వేదాశ్రమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత ధ్యాన, యోగ, ఆయుర్వేద శిక్షణ తరగతులు నేటి నుంచి ప్రారంభమవుతాయని నిర్వాహకులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కేపీహెచ్‌బీ మూడోఫేజ్‌లోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో ఈనెల 30 నుంచి పది రోజులపాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు వారు పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం 6 గంటలకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు హాజరై శిక్షణ తరగతులను ప్రారంభిస్తారని తెలిపారు.

క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కరిస్తున్నాం

- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

బంజారాహిల్స్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్టు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. బస్తీబాటలో భాగంగా శనివారం ఆమె బంజారాహిల్స్‌లోని ఉదయ్‌నగర్, ప్రేమ్‌నగర్, శ్రీరాంనగర్, సింగాడికుంటలో పర్యటించారు. స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రూ.8 కోట్ల నిధులతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ మరోవైపు సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నారన్నారు. ముఖ్యంగా నగరాన్ని పెట్టుబడులకు స్వర్గంగా తీర్చిదిద్దేందుకు కావాల్సిన అన్ని వసతులను కల్పిస్తున్నారని తెలిపారు. ప్రతీ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మేయర్ విజయలక్ష్మి

ఇంటర్ స్కూల్ పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులు



క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులు

బంజారాహిల్స్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ స్కూల్ పోటీల్లో విద్యార్థులు సత్తాచాటారు. వివిధ క్రీడలు, డ్రాయింగ్ పోటీల్లో రాణించారు. కూకట్‌పల్లి రామయ్యనగర్ బచ్‌పన్ ఏహెచ్‌పీఎస్ పాఠశాలలో శనివారం ఇంటర్ స్కూల్ పోటీలు జరిగాయి. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు క్రీడలు, డ్రాయింగ్, సాంస్కృతిక, ఉపన్యాసాలు, క్విజ్ తదితర పోటీలు నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ మురళీధర్‌రెడ్డి, ఇందులతారెడ్డి, శేషారెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై విజేతలకు ట్రోఫీ, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులను చదువులకే పరిమితం చేయకుండా మిగతా రంగాల్లో కూడా ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో ఓ పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

అవగాహనతోనే సైబర్ నేరాల నియంత్రణ

హైటెక్‌సిటీ, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): అవగాహనతోనే సైబర్ నేరాల నియంత్రణ సాధ్యమని ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ మహేందర్ రాథోడ్ ప్రజలకు సూచించారు. సామాజిక బాధ్యతలో భాగంగా హైటెక్ సిటీ సత్వ నాలెడ్జ్ సిటీలోని టంపెస్టు అడ్వర్‌టైజ్ సంస్థ సైబర్ మోసాలపై వారం రోజులుగా ప్రజలకు అవగాహన కల్పిస్తుంది. శనివారం ముగింపు సందర్భంగా నుక్కడ్ పేరుతో వీధి నాటకాన్ని ప్రదర్శించారు. సైబర్ క్రైం బ్రాంచ్‌కు చెందిన డి.విజయ్‌కుమార్ ఈ ప్రచారాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐపీఎస్ అధికారి మహేందర్ రాథోడ్ ఉద్యోగులకు పలు సూచనలు చేశారు. అనంతరం సైబర్ క్రైంపై వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. పూజాచౌటియా, గ్రీష్మా షాదోషి, మితాలి బదోటారియా, మోస్మిజైన్ ప్రదర్శించిన వీధి నాటకం నుక్కడ్ ఆకట్టుకుంది.

మహిళ మెడలోని బంగారు గొలుసు అపహరణ

మియాపూర్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనంపై వచ్చిన గుర్తుతెలియని వ్యక్తి రోడ్డుపై నడిచివెళ్తున్న మహిళ మెడలోనుంచి బంగారం గొలుసు అపహరించిన ఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ శివప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. మియాపూర్ మయూరీనగర్ కాలనీకి చెందిన బంగారం అమూల్య కాలనీలోని మ్యూజికల్ అకాడమీలో ఉద్యోగం చేస్తోంది. శనివారం కాలనీలోని వెలాస్టిన్ పాఠశాలలో ఆమె పేరెంట్స్ మీటింగ్ ముగించుకుని పనిచేస్తున్న అకాడమీకి నడుచుకుంటూ వెళ్తుంది. మార్గమధ్యలో గుర్తు తెలియని దుండగుడు ద్విచక్రవాహనంపై వెనుక నుంచి వచ్చి అమూల్య మెడలో ఉన్న 4 తులాల బంగారు గొలుసు లాక్కొని పారిపోయాడు. వెంటనే బాధితురాలు మియాపూర్ పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

స్పోర్ట్స్ కోటాలో సీట్లు, ఉద్యోగావకాశాలు

వెంగళరావునగర్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): స్పోర్ట్స్ కోటాలో కళాశాలలో సీట్లు, ఉద్యోగావకాశాలు వస్తాయని బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్ సభ్యుడు, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ హైదరాబాద్ అధ్యక్షుడు వి.చాముండేశ్వరీనాథ్ అన్నారు. మధురానగర్ సంక్షేమ సమితి, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో మధురానగర్‌లోని సీహెచ్.ఎస్.ఎన్.రాజు ఇండోర్‌స్టేడియంలో జరుగుతున్న తెలంగాణ ఓపెన్ అండర్-15 బ్యాడ్మింటన్ టోర్నమెంట్-2025 పోటీలు శనివారం ముగిశాయి. పోటీలో గెలుపొందిన వారికి అరబిందో ఫార్మా డైరెక్టర్ ఎం.మదన్ మోహన్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ దేదీప్య, అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు బి.సాయిప్రణీత్, ఎం.ఎల్.ఆర్ మోటార్స్ వ్యవస్థాపకుడు ఎం.లోకేశ్వర్‌రావు, పారిశ్రామికవేత్త వి.సుబ్బారావుతో ట్రోఫీ, బహుమతులు అందజేశారు. బాలుర సింగిల్స్ విన్నర్ హృషీకేశ్ విరాట్ ఓజా చరణ్, రన్నర్ సాయి హృషీకేశ్ భటరాజ్, బాలికల సింగిల్స్ విన్నర్ కునాలిక.జి, రన్నర్ మనస్వి, బాలుర డబుల్స్ విన్నర్స్ శౌర్యతేజ, తమన్, రన్నర్స్ దర్ష్ గోయల్, ఎన్.కుశాంత్, బాలికల డబుల్స్ విన్నర్స్ కునాలిక.జి, స్మృతిరెడ్డి, రన్నర్స్ ఆరాధ్యరెడ్డి, దక్ష గోలి, మిక్స్‌డ్ డబుల్స్ విన్నర్స్ రవికిషోర్, కునాలిక.జి, రన్నర్స్ ధ్రువ్ సింగ్, ఆరాధ్యరెడ్డి గెలిచారు. బాలికల సింగిల్స్, డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ మూడు విభాగాలలో విజేతగా నిలిచిన కునాలిక.జి బెస్ట్ ప్లెయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా నిలిచి ఎం.ఎల్.ఆర్ మోటార్స్ వ్యవస్థాపకుడు ఎం.లోకేశ్వర్ రావు చేతుల మీదుగా ఎలక్ట్రిక్ బైక్‌ను అందుకున్నారు. కార్యక్రమంలో పోటీల నిర్వహణ కమిటీ కన్వీనర్ ఎన్.వి.మనోహర్‌రావు, సమితి ప్రధాన కార్యదర్శి సాంబశివరావు, సుగుణ, హనుమంతరావు యాదవ్, ఓంప్రకాశ్ పాల్గొన్నారు.

మాక్ యూత్ పార్లమెంట్

బోరబండ, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): బోరబండ బలహీనవర్గాల కాలనీ నాట్కో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం మాక్ యూత్ పార్లమెంట్ నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు ఈ సమావేశంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పార్లమెంట్ సమావేశాల తీరు, ప్రజాస్వామ్య విలువల గురించి అవగాహన కల్పించేందుకు మాక్ యూత్ పార్లమెంట్ నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయిని గీతా కల్హారి తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.


విజేతగా హైదరాబాద్ జట్టు

ఎస్‌జీఎఫ్ క్రికెట్ విజేత హైదరాబాద్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీల్లో హైదరాబాద్ జట్టు విజేతగా నిలిచింది. శనివారం సైనిక్‌పురిలోని అరబిందో జూనియర్ కళాశాలలో జరిగిన ఫైనల్లో హైదరాబాద్ జట్టు ఏడు వికెట్ల తేడాతో నెగ్గింది. తొలుత బ్యాటింగ్ చేసిన రంగారెడ్డి జట్టు 25 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 155 పరుగులు చేసింది. ఛేదనలో హైదరాబాద్ జట్టు 22 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 157 పరుగులు చేసి నెగ్గింది. ప్రణయ్ అర్ధ సెంచరీ (83)తో జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు.


గాంధీనగర్, శ్రీరాంనగర్‌లో పర్యటించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్

డబుల్ బెడ్‌రూం ఇళ్ల ఏరియాల్లో శ్రీ గణేష్

సికింద్రాబాద్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): బస్తీలలో నెలకొన్న సమస్యలను తెలుసుకునేందుకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ శనివారం వార్డు 3లోని గాంధీనగర్, శ్రీరాంనగర్, అంబేద్కర్‌నగర్, డబుల్ బెడ్‌రూం ఏరియాల్లో పర్యటించారు. బస్తీలో కమ్యూనిటీ హాలు అవసరం ఉండడంతో వారికి హాలు నిర్మిస్తానని, వీధి దీపాలు మంచినీటి సరఫరా అంతర్గత రహదారులు, బోర్‌వెల్‌ను మెరుగు పరచవలసిన అవసరం ఉందని బస్తీ వాసుల సమక్షంలోనే అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలను మెరుగు పరచమని చెప్పారు. ప్రభుత్వంతో మాట్లాడి పురాతన ఇండ్ల స్థానంలో నూతన ఇండ్ల నిర్మాణం చేపడతానన్నారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేష్, ఉత్తరయ్య, జమీల్, శ్రీనివాస్‌గౌడ్, వినోద్, మురళి, బాలంరాయి, వినోద్, అజర్ గోమతి యూసఫ్, తదితరులు పాల్గొన్నారు.


కళార్చనలో కళాశాల విద్యార్థులు

నృత్య కళాశాలలో సాంస్కృతిక కళార్చన

చిలకలగూడ, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): మారేడ్‌పల్లి శ్రీ భక్త రామదాసు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో శనివారం విద్యార్థినీ విద్యార్థులచే కళార్చన సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు. ఇందులో హిందుస్థానీ గాత్రం, వీణ, వయోలిన్, తబల, మృదంగం, కూచిపూడి అభ్యసిస్తున్న విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల అధ్యాపక బృందం నాగేశ్వరరావు, అనిల్‌కుమార్, రవికాంత్, జయలక్ష్మి, దయాసాగర్, ప్రశాంత్ కుమార్ పాల్గొన్నారు.


దుప్పట్లను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ కొంతం దీపిక

పారిశుధ్య కార్మికులకు దుప్పట్ల పంపిణీ

రెజిమెంటల్‌బజార్, నవంబరు29 (ఆంధ్రజ్యోతి): వణికించే చలిలో సైతం పారిశుధ్య కార్మికులు విధులు నిర్వహిస్తూ నగర పరిశుభ్రత కోసం కష్టపడుతున్నారని కార్పొరేటర్ కొంతం దీపిక అన్నారు. శనివారం క్లాక్ టవర్ పార్కులో మోండా డివిజన్‌లో పనిచేస్తున్న 200మంది జీహెచ్‌ఎంసీ కార్మికులకు దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎస్ ధనాగౌడ్, నాయకులు కొంతం నరేశ్, రామకృష్ణ ప్రశాంత్, సుభాష్, నరేందర్, గణేశ్, విశాల్, రాహుల్ హరి, భాగ్య, సంగీత, కావ్య, లక్ష్మి, సునీత, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ సభ్యురాలు పులి కల్పన

చట్టం ముందు అందరూ సమానమే: పులి కల్పన

అడ్డగుట్ట, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : భారత రాజ్యాంగం ప్రకారం చట్టం ముందు అందరూ సమానమేనని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సభ్యురాలు పులి కల్పన అన్నారు. శనివారం అడ్డగుట్ట ఆజాద్‌చంద్రశేఖర్ నగర్ లో ఏర్పాటు చేసిన పౌరహక్కుల అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, ఎస్సీ ఎస్టీ లను కులం పేరుతో దూషించినా, బోనాలు తదితర ఉత్సవాల్లో వివక్ష చూపించినా చట్ట ప్రకారం చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వ పథకాలను హక్కుగా అమలు చేయాలన్నారు. చట్టాలు, పథకాలపై తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో తుకారాంగేట్ పోలీస్ స్టేషన్ ఎస్సై రామకృష్ణ, మారేడుపల్లి తహసీల్దార్ సీనియర్ ఇన్‌స్పెక్టర్ మోహన్, బీఎస్పీ నాయకులు జోగు ఈశ్వర్ పాల్గొన్నారు.

'ఓయూ గెజిటెడ్' అధ్యక్షుడిగా బోయకుమార్

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఉస్మానియా యూనివర్సిటీ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడిగా డాక్టర్ బోయ కుమార్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా పి.లింగా రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సి.ఉపేందర్, జాయింట్ సెక్రటరీగా నర్సింలు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా సయ్యద్ రియాజ్, మహిళా కార్యదర్శి పి.ప్రణీత, కోశాధికారిగా రాజేష్ బాబు ఎన్నికయ్యారు. బోయ కుమార్ గతంలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు, కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యలపై, గ్రూప్-1 అవకతవకలపై పోరాడారు.



ఎల్‌ఓసీ అందజేత

సీఎంఆర్ఎఫ్ (రూ.1.5 లక్షలు) ఎల్‌ఓసీ పత్రాన్ని రసూల్‌పుర ఇందిరమ్మ నగర్‌కు చెందిన బాలరాజు అనే బాధితుడికి తన క్యాంపు కార్యాలయంలో అందజేస్తున్న కంటోన్మెంట్‌ఎమ్మెల్యే శ్రీగణేష్

-మారేడుపల్లి,(ఆంధ్రజ్యోతి)


సికింద్రాబాద్ మారేడుపల్లిలోని సెయింట్ ఆండ్రూస్ ఆర్థోడాక్స్ చర్చ్


సెయింట్ ఆండ్రూస్ ఆర్థోడాక్స్ చర్చ్ లోపలి భాగం


విద్యుత్ కాంతులతో ముస్తాబైన చర్చ్

మారేడుపల్లి చర్చికి 75 ఏళ్లు

సెయింట్ ఆండ్రూస్ ఆర్థోడాక్స్ చర్చి ప్లాటినం జూబ్లీ వేడుకలు ప్రారంభం


1865లో నిర్మించిన అతి పురాతనమైన చర్చ్


ధ్వజస్తంభం ఉన్న ఏకైక చర్చ్

మారేడుపల్లి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : సికింద్రాబాద్ మారేడుపల్లిలోని సెయింట్ ఆండ్రూస్ ఆర్థోడాక్స్ చర్చి (వలియపల్లి)కి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నవంబరు 30 నుంచి ఏడాది పాటు ప్లాటినం జూబ్లీ వేడుకలు జరుగనున్నాయి. జంట నగరాల్లో సిరియన్ క్రైస్తవ ప్రార్థనల ప్రారంభానికి 75 ఏళ్ల పూర్తి కావడంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. 1865లో బ్రిటీష్ వారు నిర్మించిన ఈ చర్చి, స్వాతంత్ర్యం అనంతరం సిరియన్ క్రైస్తవుకు అప్పగించడం జరిగింది. 1951లో ఆర్థోడాక్స్ పారిష్‌గా అధికారిక గుర్తింపు పొందింది. 2005లో కొత్త చర్చి భవనం ప్రతిష్ఠించారు. ప్రస్తుతం 400 కు పైగా కుటుంబాలు సభ్యులుగా ఉన్న ఈ పారిష్, నగర వ్యాప్తంగా సిరియన్ క్రైస్తవులకు ఒక ప్రధాన ఆధ్యాత్మిక కేంద్రంగా కొనసాగుతోంది. మార్తోమా చర్చితో పక్క పక్కనే ఉండటం ఈ చర్చిని మత సామరస్యానికి ప్రతీకగా నిలబెడుతుంది. ఈ ఏడాది పొడవునా ఐక్యత, దాతృత్వం నినాదంతో రక్తదాన, వైద్య శిబిరాలు, యువజన కార్యక్రమాలు, మ్యూజికల్ ఈ వెనింగ్‌లు, దాతృత్వ సేవలు నిర్వహించనున్నారు. ఇది మన పూర్వీకుల ప్రార్థనా సాంప్రదాయాలకు ఘన నివాళి అని వికార్ రెవరెండ్ ఫాదర్ బినో శ్యామ్యుల్ తెలిపారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో దివ్యాంగులకు గౌరవం ఇవ్వాలి

● ప్రతీ కార్యాలయంలో వీల్ చైర్ ఏర్పాటు చేయాలి ● సీపీ సజ్జనార్‌కు దివ్యాంగుల మహిళా సంఘం అధ్యక్షురాలి వినతి

అడ్డగుట్ట, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ కార్యాలయాల్లో దివ్యాంగులకు ఎవరు కూడా గౌరవం ఇవ్వడంలేదని తుకారాంగేట్‌కు చెందిన దివ్యాంగుల మహిళా సంఘం అధ్యక్షురాలు తాళ్ల మాధవి శనివారం నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. మహిళా దివ్యాంగులు సీపీ కార్యాలయంలో సీపీ సజ్జనార్‌కు శాలువ కప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యాలయాల్లో దివ్యాంగులకు గౌరవం ఇవ్వకుండా కనీసం కూర్చోమని కూడా అనడంలేదని సీపీ దృష్టికి తీసుకొచ్చారు. అదే విధంగా ప్రభుత్వ ఆస్పత్రులో దివ్యాంగులకు కనీసం ర్యాంప్‌ల వద్ద వీల్ చైర్లు లేవని వార్డులకు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నామని ఆవేదనవ్యక్తం చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్ లో కూడా దివ్యాంగులకు వీల్ చైర్లు ఏర్పాటు చేయాలని సీపీని కోరారు. అదే విధంగా దివ్యాంగుల చట్టం ప్రకారం అవగాహన కల్పించేందుకు పోలీసులు సహకరించాలన్నారు.


సజ్జనార్‌కు శాలువ కప్పుతున్న దివ్యాంగులు

నోటరీ అడ్వకేట్ల సమస్యలు పరిష్కరించాలి : గంజి యాదగిరి

పద్మారావునగర్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ అడ్వకేట్ నోటరీస్ అసోసియేషన్ (తానా)ఆధ్వర్యంలో ప్రాక్టీసింగ్ నోటరీ అడ్వకేట్ల సమస్యలపై రాష్ట్రస్థాయి నోటరీ అడ్వకేట్ల సదస్సు విజయవంతంగా నిర్వహించారు. శనివారం సికింద్రాబాద్ బోలక్‌పూర్ లోని ఎవర్ గ్రీన్ ఫ్రెండ్స్ అసోసియేషన్ కమ్యూనిటీ హాలులో నిర్వహించిన సదస్సుకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ జనరల్ అండ్ కమిషనర్ కృష్ణమాచార్యులు, రిజిస్ట్రార్ పళని కుమారి, సూపరింటెండెంట్ సింధూజ, అధికారులు హేమంత్ నీరజ హాజరయ్యారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆన్‌లైన్ విధానాన్ని గురించి ఆయన వివరించారు. ఈ సందర్భంగా తానా రాష్ట్ర అధ్యక్షుడు గంజి యాదగిరి మాట్లాడుతూ.. రాష్ట్రంలో 2 వేలకు పైగా ఉన్న ప్రాక్టీసింగ్ నోటరీ అడ్వకేట్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు. నోటరీ అడ్వకేట్ల రెన్యూవల్‌ను ప్రభుత్వం ఎలాంటి కండీషన్లు లేకుండా చేయాలని కోరారు. ఈ మేరకు నోటరీ అడ్వకేట్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తానా తరపున ఆయన అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సదస్సులో సంఘం గౌరవ అధ్యక్షులు గోలి దేవేందర్ బాబు, కార్యదర్శి మాయబ్రహ్మ నర్సింహ, నర్సింహారావు, అనిల్‌కుమార్, ఎంఎం బేగ్, కోశాధికారి ఏబి నర్సింహరావు, వివిధ జిల్లాలకు చెందిన నోటరీ అడ్వకేట్లు పాల్గొన్నారు.



ఐజీ కృష్ణమాచార్యులకు వినతి పత్రం అందజేస్తున్న యాదగిరి

ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు దూరంగా ఉండండి


విద్యార్థులకు సైబర్ మోసాలపై అవగాహన కల్పిస్తున్న సీఐ శ్రీకాంత్ రెడ్డి


సైబర్ సింబ ప్రోగ్రాంలో మాట్లాడుతున్న ఏసీపీ రమేష్

అడ్డగుట్ట, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): సైబర్ మోసాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని తుకారాంగేట్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ రెడ్డి వారికి అవగాహన కల్పించారు. శనివారం ఈస్ట్ మారేడుపల్లిలో ఉన్న రాగుర్స్ కాలేజీలో సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమంలో సీఐ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ మాట్లాడుతూ, ఆన్‌లైన్ వెబ్‌సైట్, ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, క్రికెట్ బెట్టింగ్‌లతో తమకు తెలియకుండా మోసపోతున్నారని, ఇలాంటి యాప్‌లకు దూరంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఆన్‌లైన్ గేమ్‌లపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలన్నారు. ముఖ్యంగా స్మార్ట్ ఫోన్‌లో వచ్చే ఏపీకే లింక్‌ను ఎట్టిపరిస్థితుల్లో ఓపెన్ చేయవద్దని లేదంటే మీ బ్యాంకులో ఉన్నడబ్బు కాజేసే ప్రమాదం ఉందన్నారు.

ఇలాంటి యాప్‌ల వల్ల జరిగే నష్టం ఎంతో ఉందని ఏదైన అనుమానం కలిగినా, మోసపోయినా వెంటనే 1930 నెంబర్‌కు నుంచి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో 75 మంది విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు.

సైబర్ సింబ ప్రోగ్రాంలో..

తిరుమలగిరి నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాల పట్ల జాగ్రత్తలు పాటించాలని తిరుమలగిరి డివిజన్ ఏసీపీ రమేష్ పిలుపునిచ్చారు.

శుక్రవారం తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని దుర్గవిహార్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన సైబర్ సింబ ప్రోగ్రాంలో పాల్గొని పౌరులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ఇన్‌స్పెక్టర్ నాగరాజు, పాపారావు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

దీక్షా దివస్‌కు బీఆర్‌ఎస్ నాయకులు


దీక్షాదివస్‌కు కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలతో వెళుతున్న ఎమ్మెల్యే పద్మారావుగౌడ్


అడ్డగుట్ట నుంచి బయలుదేరిన డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి

బౌద్ధనగర్, పద్మారావునగర్, తిరుమలగిరి, రెజిమెంటల్‌బజార్, అడ్డగుట్ట, నవంబరు29, (ఆంధ్రజ్యోతి): బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ భవన్‌లో శనివారం చేపట్టిన దీక్షాదివస్ పురస్కరించుకుని సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించాయి. సీతాఫల్‌మండి క్యాంపు కార్యాలయం నుంచి ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజ, లింగాని ప్రసన్నలక్ష్మీ, సునీతా, యువనాయకుడు తీగుళ్ల రామేశ్వర్‌గౌడ్, సుంకు రామచందర్, సమన్వయ కర్త రాజు సుందర్ తదితరులు పాల్గొన్నారు. సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సూచనల మేరకు పద్మారావునగర్ బీఆర్‌ఎస్ పార్టీ ఇన్‌చార్జి గుర్రం పవన్‌కుమార్ గౌడ్ నేతృత్వంలో పద్మారావునగర్ నుంచి బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తెలంగాణ భవన్‌కు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ లో స్వెటర్లు, పండ్లను పంపిణీ చేశారు. రెజిమెంటల్‌బజార్‌లో విద్యార్థులకు భోజనం వడ్డించారు. అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి ఆధ్వర్యంలో దాదాపు 200మంది కార్యకర్తలు, అభిమానులు ర్యాలీగా బైకులు కార్లతో తెలంగాణ భవన్‌కు బయల్దేరి వెళ్లారు.


తెలంగాణ భవన్ వద్ద బన్సీలాల్‌పేట్ బీఆర్‌ఎస్ నాయకులు

గాంధీ ఆస్పత్రి నుంచి మహిళ అదృశ్యం


అదృశ్యమైన లక్ష్మి

బౌద్ధనగర్, నవంబరు29 (ఆంధ్రజ్యోతి): గాంధీ ఆస్పత్రి నుంచి ఓ మహిళ అదృశ్యమైన సంఘటన చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. కొడంగల్ మండలం రావులపల్లి గ్రామానికి చెందిన టి.లక్ష్మి(42) గాంధీ ఆస్పత్రిలో మోకాళ్లనొప్పి, ఫిట్స్ చికిత్స చేయించుకుంటుంది. ఈనెల 19న చికిత్స నిమిత్తం ఆమె గాంధీ ఆస్పత్రిలో అడ్మిట్ అయ్యింది. తమ్ముడు నర్సింహులుకు మరొకరి ఫోన్‌తో కాల్ చేసి తన మొబైల్ రీచార్జ్ చేయమని రూ.500 గుగూల్ పే చేయాలని కోరింది. కొద్దిసేపటికే మరొకరి ఫోన్ నుంచి వేరేవాళ్ల ఫోన్‌చేసి మీ అక్కకు ఫిట్స్ వచ్చిందని ఆస్పత్రికి రావాలని తెలిపారు. కుటుంబసభ్యులు ఆస్పత్రికి వెళ్లి చూడగా లక్ష్మి కనిపించలేదు. ఆస్పత్రిలో పలుచోట్ల గాలించినా ఫలితం లేదు. దీంతో తన అక్క కనిపించటం లేదని తమ్ముడు నర్సింహులు శుక్రవారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తన అక్కకు కల్లుతాగే అలవాటు ఉందని ఫిర్యాదులో పేర్కొన్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మహిళతో సహజీవనం.. బెదిరింపులు.. కత్తితో దాడి

బంజారాహిల్స్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): మహిళతో సహజీవనం మొదలు పెట్టాడు. కొన్ని రోజులకు ఆమె ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ చేస్తానని బెదిరించాడు. చివరకు కత్తితో ఆమెను పొడిచిన యువకుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. బంజారాహిల్స్ రోడ్డు నెంబర్.13 ఎన్‌బీటీనగర్‌కు చెందిన లక్ష్మీకి 2015లో లక్ష్మణరావుతో వివాహమైంది. కుమారుడు, కుమార్తె పుట్టాక ఇద్దరి మధ్య విభేదాలు రావడంతో విడిపోయారు. కొంతకాలానికి ప్రగతి నగర్‌లో హోటల్ నిర్వహించే తేజతో పరిచయమైంది. ఇద్దరూ కలిసి తిరుపతిలో వివాహం చేసుకున్నామని నమ్మించి అదే బస్తీలో ఓ గది తీసుకొని సహజీవనం మొదలుపెట్టారు. రెండు నెలలుగా తేజ ప్రవర్తనలో మార్పు వచ్చింది. ఆమె వ్యక్తిగత ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ చేస్తానంటూ బెదిరించాడు. ఇదే విషయమై ఈనెల 28న ఇద్దరి మధ్య తీవ్ర గొడవ జరిగింది. ఆగ్రహంతో తేజ అక్కడే ఉన్న కూరగాయల కత్తితో ఆమె ఛాతిలో పొడిచి పారిపోయాడు. రక్తస్రావంలో పడి ఉన్న ఆమెను స్థానికులు ఉస్మానియాకు తరలించారు. బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మాస్ కాపీయింగ్ వార్తలపై స్పందించిన ఓయూ

● వివరణ ఇవ్వాలని డిగ్రీ కళాశాల యాజమాన్యానికి నోటీసులు

హైదరాబాద్ సిటీ, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఎంఎస్ డిగ్రీ కళాశాలలో మాస్ కాపీయింగ్ జరుగుతుందంటూ వచ్చిన వార్తలపై ఉస్మానియా విశ్వవిద్యాలయం తీవ్రంగా స్పందించింది. మీడియా, సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన రెండో అంతస్తు నుంచి పుస్తకాలు కిందపడే వీడియోపై వివరణ కోరింది. ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం ఆదేశంతో అకడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య కిషన్ కళాశాల యాజమాన్యం నుంచి లిఖితపూర్వక సమాధానం ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చిన వీడియోకు పరీక్షలకు సంబంధం లేదని ఈ మేరకు ఎంఎస్ డిగ్రీ కళాశాల యాజమాన్యం ఉస్మానియా విశ్వవిద్యాలయానికి వివరణ ఇచ్చింది. పరీక్షల నిర్వహణలో ఓయూ కఠినంగా వ్యవహరిస్తుందని ఈ మేరకు అకడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య కిషన్ ఓ ప్రకటనలో తెలిపారు.

ఎస్టీపీ స్థల మార్పిడి చేపట్టాలి

● నిపుణుల కమిటీకి అభ్యంతరాలు చెప్పాలని సూచన

ఉప్పల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఉప్పల్ హిల్స్‌లో నూతనంగా నిర్మిస్తున్న మురుగునీటి శుద్ధి కేంద్ర (ఎస్టీపీ)ని మరోచోటకు మార్చాలనే స్థానికుల డిమాండ్‌ను ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. శనివారం ఆయన ఉప్పల్ బీజేపీ నాయకులు, ఉప్పల్‌హిల్స్, కురుమానగర్‌లకు చెందిన స్థానికులతో కలిసి ఎండీ అశోక్‌రెడ్డిని కలిసి ఎస్టీపీకి సంబంధించిన పలు అంశాలపై వివరించారు. అదే విధంగా ప్రాజెక్టు వివరాలను కూడా ఎండీ అశోక్‌రెడ్డి వివరించారు. అయితే ఎస్టీపీ నిర్మాణానికి ప్రత్యామ్నాయ స్థలం చూపిస్తే వెంటనే అక్కడకు మార్చుతామని హామీ ఇచ్చారు. స్థల మార్పిడిపై ముగ్గురితో నిపుణుల కమిటీని వేస్తామని హామీ ఇచ్చారు. ఆ నిపుణుల కమిటీ రెండు మూడు రోజుల్లో ఉప్పల్ హిల్స్ ఎస్టీపీని సందర్శిస్తుందని, ఆ కమిటీ ముందు తమ అభ్యంతరాలను చెప్పాలని జలమండలి ఎండీ సూచించినట్లు బీజేపీ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ ఉప్పల్ నియోజకవర్గం కన్వీనర్ దేవసాని బాలచందర్, బీజేపీ సీనియర్ నాయకులు మహంకాళి లక్ష్మన్, రావుల బాలకృష్ణగౌడ్, పోగగోని గోపాల్‌గౌడ్, శ్రీశైలం, రాజు, మంగ సుధాకర్‌లు పాల్గొన్నారు.

● ఎస్టీపీ సమస్యపై జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి భూగర్భ డ్రైనేజీ ఆధునీకరణ కోసం కొత్త ప్రతిపాదనలు పంపితే తాను కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలో డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరించాల్సిన అవసరం ఎంతో ఉందని వివరించారు.

వైభవంగా స్వామివారి కల్యాణం

అల్వాల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): అల్వాల్‌లోని శ్రీబాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం స్వామివారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ రాజాసంజయ్‌గోపాల్ సైంచర్, పునరుద్ధరణ కమిటీ సభ్యుడు వెంకట్రామ్‌రెడ్డి తదితరులు ఆయనకు స్వాగతం పలికారు. స్వామివారికి ఈవో మఠం వీరేశం తలంబ్రాలు, పట్టువస్త్రాలను అందజేశారు. అనంతరం కల్యాణంలో పాల్గొన్న భక్తులను సన్మానించారు. కార్యక్రమంలో ఆచార్య విజయ సారథి, పురోహితులు రఘు పంతులు, వంశీ, నిమ్మ సునీత, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



శుభాకాంక్షలు..

సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షునిగా నియామకమైన దీపక్‌జాన్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న చిలకలగూడకు చెందిన గ్రేటర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నాగులూరి సాయిబాబా

- (బౌద్ధనగర్, ఆంధ్రజ్యోతి)